# సంతాల్ జానపద కథలు

రచన:

**సౌభాగ్య**

ప్రచురణ :

సరోజారాయ్ కమ్యూనికేషన్స్

నిశ్చింత్ టవర్స్, ఫ్లాట్ నెం. 306, అశోక్‌నగర్, హైదరాబాద్-500 020. ఫోన్స్: 040-27623320

# SANTHAAL
# JANAPADA KATHALU

Written by :
**SOWBAGHYA**
Address :

First Edition : 2015

Rs. 80/-

Composed, Designed & Printed at :
**SAROJA ROY DTP & Graphics**,
HYDERABAD.

Printed at:
**AKRUTHI OFFSET PRINTERS**
1-1-191/A, Chikkadapally, Hyderabad - 500 020
Ph: 27664525, 66626475.

© Publisher

***Published by:***

**SAROJA ROY Communications**
**Nischit Towers, Flat No. 306, Ashok nagar,**
**Hyderabad - 500 020. Ph: 040-27623320.**

# రచయిత గురించి



సౌభాగ్య అసలు పేరు విజయకుమార్. సౌభాగ్య అన్నది అతని కలం పేరు. తెలుగు ఎం.ఎ. చేశారు. ఆబిడ్స్‌లోని గ్రామర్ స్కూల్లో టీచర్‌గా పనిచేసి ఇటీవలె రిటైరయ్యారు. గత నాలుగు దశాబ్దాలుగా సౌభాగ్య తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో విశేష కృషి చేశారు.

సౌభాగ్య కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడు. సంధ్యా బీభత్సం, కృత్యాద్యవస్థ, సింహావలోకనం, పునరుత్థానం, ప్రేమ కవితలు, యాభై దాటిన యవ్వనం సౌభాగ్య కవితా సంపుటాలు. సాహిత్య వ్యాసాలు, సమీక్షలు, వ్యాసాలు ద్వేషాలు సౌభాగ్య విమర్శ గ్రంథాలు.

ప్రసిద్ధ ఉర్దూ కవులు, ప్రాపర్టియస్ కవిత, ఆధునిక ప్రపంచకవులు, రెండు వందల ఏళ్ళ జాన్‌కీట్స్, ఇరవయ్యో శతాబ్దం ఇంగ్లీషు కవులు, ఈ కాలం కవులు, వజ్ర శకలాలు, మొదలయినవి ప్రపంచ సాహిత్య పరిచయ గ్రంథాలు. శిఖామణి, యాకూబ్, ఆశారాజు, కందుకూరి శ్రీరాములు, కె.ఎస్. రమణ తదితర కవులపై కవిత్వ పరామర్శ గ్రంథాలు రాశారు. ఆస్కార వైల్డ్ ఆలోచనలు, నిత్య జీవితంలో ధ్యానం, అద్భుతమైన కథలు, పాశ్చాత్య సంగీత కారుల జీవితాలు, తావో తరంగాలు వంటి వైవిధ్య తాత్విక రచనలు చేశారు. అక్బర్ బీర్బల్ కథలు, గ్రీకు రోమన్ కథలు, ఈసఫ్ కథలు, మంచి మంచి కథలు వంటి ఎన్నో పిల్లల కోసం కథా సంపుటాలు తెచ్చారు.

ప్రపంచ ప్రసిద్ధమయిన జోక్స్ రెండు సంపుటాలు తెచ్చారు.

సుప్రసిద్ధ మార్మికుడు ఓషో రచనల్ని తెలుగువాళ్ళకు పరిచయం చేసే పనిలో వున్నారు.

**- పబ్లిషర్**

# విషయ సూచిక

1. సంపన్న వ్యాపారి
2.
3. రాత్రింబగళ్ళు ఎలా ఏర్పడ్డాయి?
4. పొడవైన గడ్డి
5. పెళ్ళికూతుర్ని పొందే మార్గం
6. అన్నదమ్ములు చెల్లెలు
7.
8. లిటా అతని జంతువులు
9. సంబంధం
10.
11.
12.
13.
14. లక్ష్మణ్–అడవి దున్నలు
15.
16.
17. రాజు–పాము
18. ఘోర్మొహోలు

# 1

# 2

# 3 రాత్రింబగళ్ళు ఎలా ఏర్పడ్డాయి?

ప్రపంచం ఆరంభంలో చంద్రుడు లేడు, సూర్యుడొక్కడే ఉండేవాడు. ఎప్పుడూ అస్తమించేవాడు కాదు. నిరంతరం వెలుగుతూ ఉండేవాడు.

ఒకరోజు దేవుడు భూమ్మీదకు వచ్చి పొలాల్ని తయారుచేస్తున్న మనిషిని చూశాడు. మనిషికి ఆయన దేవుడని తనలానే తనను తయారుచేశాడని తెలీదు. దేవుడు దగ్గరున్న పొలాన్ని చూపించి 'నువ్వు ఎప్పుడు ఈ పొలాన్ని తయారుచేశావు?' అన్నాడు.

మనిషి ఇప్పుడే అన్నాడు.

దేవుడు కొంతదూరంలో ఉన్న పొలాన్ని చూపించి 'దాన్ని ఎప్పుడు సిద్ధం చేశావు' అన్నాడు. మనిషి 'ఇప్పుడే' అన్నాడు.

మనిషి మళ్ళీ 'అన్ని పొలాల్ని ఇప్పుడే తయారుచేశాను' అన్నాడు.

దేవుడు ఆశ్చర్యమేసింది. చిత్రంగా అనిపించింది.

అక్కడ దగ్గర్లో తడిగా అప్పుడే అన్నం తిన్న ఆకుల్ని చూసి 'ఎప్పుడు నువ్వు ఆ ఆకుల్లో తిన్నావు?' అన్నాడు. మనిషి 'ఇప్పుడే' అన్నాడు.

దూరంగా ఎండిన ఆకుల్ని చూసి 'మరి వాటిల్లో ఎప్పుడు తిన్నావు?' అన్నాడు. మనిషి 'ఇప్పుడే' అన్నాడు.

దేవుడికంతా వింతగా అనిపించింది. దేవుడు నా ప్రియమైన మానవుడా? నువ్వు ఎప్పుడు పనిచేస్తావు? ఎప్పుడు విశ్రాంతి తీసుకుంటావు?' అని అడిగాడు.

మనిషి 'ఇప్పుడే విశ్రాంతి తీసుకుంటాను. ఇప్పుడే పనిచేస్తాను. ఇప్పుడు' కాని సమయమంటూ వేరేలేదు. వేరుగా విశ్రాంతి తీసుకోవడం ఎలా?' అన్నాడు. దేవుడి కళ్ళు తెరుచుకున్నాయి. మనిషిని పనిచేయడానికి ఒకసమయం, విశ్రాంతికి ఒక సమయం ఏర్పాటు చేయాలని సంకల్పించాడు.

'భవిష్యత్తులో నీకు విశ్రాంతికి కావలసిన సమయం ఏర్పాటు చేస్తాను. నీకు విశ్రాంతికి రాత్రిని ఏర్పాటు చేస్తాను' అన్నాడు.

మనిషి 'మీరు ఏం చెబుతున్నారో నాకు అర్థంకావడం లేదు. మీరు రాత్రిని ఏర్పరుస్తారని అంటున్నారు? ఇంతకూ ఎవరు మీరు?' అని అడిగాడు. దేవుడు చిరునవ్వు నవ్వి అదృశ్యమయ్యాడు.

దేవుడు సూర్యుడి దగ్గరకు దూతను పంపి 'నువ్వు కదలకుండా ఉంటూ నిరంతరం ప్రకాశిస్తూ ఉన్నావు. దానివల్ల చాలా ఇబ్బందిగా ఉంది. అందువల్ల కాలవిభజన అంటే లేకుండా పోయింది. మనిషికి పనిచెయ్యడానికి ఒక సమయం, తినడానికి ఒక సమయం అంటూ లేకుండా పోయింది. అసలు విశ్రాంతి అంటే ఏమిటో తెలీకుండా పోయింది. ఇది ఇలా కొనసాగితే అంతులేని శ్రమతో మనిషి చనిపోయే వీలుంది. కాబట్టి నువ్వు ఎంతకాలం వెలుగుతూ ఉంటావో అంతకాలం దాక్కుని ఉండు. నువ్వు దాక్కుని ఉంటే మనిషి ఏమీ కనిపించదు. ఏమీ చూడలేడు. దానివల్ల అతను విశ్రాంతి తీసుకుంటాడు' అని చెప్పాడు.

అప్పటినించీ సూర్యుడు సాయంత్రాలప్పుడు అస్తమించడం ఆరంభించాడు. అందువల్ల రాత్రయితే చీకటి వ్యాపించడం ఆరంభమైంది. మనిషి ఆశ్చర్యానికి లోనయ్యాడు. అతనికి ఏదీ కనిపించకుండా పోయింది. దానివల్ల వెలుగు ఉన్నప్పుడే పనిపూర్తి చేసుకోవడం ఆరంభించాడు. దానికి మించి అతనికి మార్గం లేకుండా పోయింది. చీకట్లో తడుముకోవాల్సి వచ్చింది. అందువల్ల సూర్యోదయం నించీ మొదలుపెట్టి సూర్యాస్తమయం దాకా పనిచేయడం అలవాటు చేసుకొన్నాడు. చీకటిపడ్డాకా పని ఆపేశాడు.

దేవుడు మళ్ళీ మనిషి దగ్గరకు వచ్చాడు. ఇప్పుడు నీకు రాత్రంటే ఏమిటో తెలిసిందనుకుంటాను. ఎప్పుడయితే కాంతి ఉంటుందో అప్పుడు పనిచేయి. ఎప్పుడు చీకటి పడుతుందో అప్పుడు విశ్రాంతి తీసుకో. దానివల్ల మళ్ళీ తెల్లవారుతూనే నువ్వు లేచి పనిచేసుకోవచ్చు. మళ్ళీ చీకటి పడగానే విశ్రాంతి తీసుకోవచ్చు.

అప్పుడు మనిషి ఆయన్ని దేవుడు అని అర్థం చేసుకున్నాడు.

మనిషి దేవుడికి నమస్కరించి 'దేవుడా! నేను అర్థంచేసుకున్నా. మీరు చెప్పిన పగలు అంటే కాంతి ఉండేదని, రాత్రి అంటే చీకటి ఉండేదని చెప్పిన విషయం అర్థం చేసుకున్నాను. మీరు చెప్పినట్లు పగలు పనిచేస్తూ రాత్రి విశ్రాంతి తీసుకుంటాను' అన్నాడు.

దేవుడు నీ ఇబ్బందులేమయినా ఉంటే చెప్పు అన్నాడు.

మనిషి 'దేవా! చీకటిపడ్డాకా నేను పనిచెయ్యడం ఆపేస్తాను. ఇంటికి బయల్దేరుతారు. దారిలో గుంతలుంటాయి. చీకటి పడిపోతుంది. నేనుకొన్నిసార్లు గుంతల్లో పడతాను.

నేను భద్రంగా తిండి సమయానికి ఇంటికి చేరేమార్గం చెప్పండి అన్నాడు.

దేవుడు తను చేసిన పనులకున్న పరిమితుల్ని గమనించాడు. వాటికి కొన్ని సర్దుబాట్లు చెయ్యాలని సంకల్పించాడు.

సరే, నీ ఇబ్బందులు గమనించాను. చీకటి పడగానే చంద్రుణ్ణి ఆకాశంలోకి రమ్మంటాను. రాత్రిపూట కొద్దిగా వెలుగునిమ్మంటాను. దానివల్ల చీకట్లో నువ్వు నడిచిపోయే వీలు కలుగుతుంది' అన్నాడు.

ఈ మాటలని దేవుడు మాయమయ్యాడు.

అప్పటినించీ రాత్రిపూట చంద్రుడు ఆకాశంలోకి వచ్చి కొద్దిగా వెలుగును అందిస్తున్నాడు.

# 4 పొడవైన గడ్డి

సంతాల్ పరగణాల్లో ఒక ప్రత్యేకమయిన గడ్డి పర్వతాలపై పెరుగుతుంది. ఆ పర్వతాల్లో నివసించే గిరిజన తెగలు కూడా ప్రత్యేకమయిన వాళ్ళే వాళ్లని 'పహారియా' లంటారు. అక్కడ కొండలపై పెరిగే గడ్డిని 'సబాయి' గడ్డి అంటారు. ఆ గడ్డిని పెంచడంలో పెరిగాకా దాన్ని కోయడంలో వాళ్ళు ప్రవీణులు. ఆ గడ్డి చాలా పొడవు పెరుగుతుంది. ఆ గడ్డి పేపరు తయారీని పనికొస్తుంది. వాళ్ళు ఆ గడ్డిని కోసి మోపులు కట్టి పర్వతాలనించీ కిందకు వచ్చి మైదాన ప్రాంతాల్లోని గ్రామాల్లో జరిగే సంతల్లో అమ్ముతారు. సబాయి గడ్డి పెరగడం గురించి ఆ ప్రాంతంలో ఈకథ ప్రాచుర్యం కలిగింది.

పూర్వం ఆరుగురు అన్నదమ్ములుండేవాళ్ళు. వాళ్ళకి ఒకటే చెల్లెలు. అన్నలు పగలంతా అడవుల్లో జింకలు, కుందేళ్ళు వేటాడుతూ గడిపేవాళ్ళు. ఇంట్లో పనులు చూసుకుంటూ వాళ్ళ చెల్లెలు ఇంటి పట్టునే ఉండేది. ఆమె మంచి వంటగత్తె. ఆమె ఎంతో రుచిగా వండిపెట్టేది. ఆమె వంటలంటే అన్నలకు ఎంతో ఇష్టం.

ఒకరోజు వాళ్ళు వేటకు వెళుతూ కూరచెయ్యడానికి ఏమీ లేకపోవడంతో ఆ పూటకు పచ్చగా పెరిగిన పచ్చిక కూరను అన్నంలోకి చెయ్యమని చెల్లెల్తో చెప్పారు. ఆ గడ్డి నీటికుంటల దగ్గర గుబురుగా పెరుగుతుంది. ఆమె ఆ గడ్డిని తీసుకొొచ్చి ముక్కలుగా తరుగుతూ ఉంటే ఆమె వేలు తెగింది. కొన్ని రక్తపు చుక్కలు గడ్డిపరకల మీద పడ్డాయి.

అన్నలు వేటనించీ తిరిగి వచ్చి అన్నం వడ్డించమన్నారు. చెల్లెలు అందరికీ వడ్డించింది. గడ్డికూర కలుపుకుని తింటే అమోఘం అనిపించింది. ఎంతో రుచిగా ఉంది.

అన్నలు ఆశ్చర్యపడి ఈ గడ్డితో బాటు ఏం మసాలాలు కలిపావు. వంట ఇంత రుచిగా ఉందే అన్నారు.

చెల్లెలు ఏం లేదు, గడ్డి తరుగుతూ ఉంటే ఒకట్రెండు నెత్తుటి చుక్కలు దాంట్లోపడ్డాయి అంది.

అన్నలు ఆలోచనలో పడ్డారు. మరుసటిరోజు వేటకు వెళుతూ ఆమె ఒకటి రెండు

నెత్తుటి చుక్కలేయింత మధురంగా ఉంటే ఆమె మాంసం ఎంత మధురంగా ఉంటుందో అనుకున్నారు. అన్నలు చెల్లెల్ని చంపి తినాలని నిర్ణయించుకున్నారు.

ఆ చర్చలో చిన్నవాడయిన 'లిటా' వాళ్లతో బాటు వున్న వాళ్ళ మాటలకు అంగీకారం తెలపలేదు. అట్లా అని వ్యతిరేకించనూ లేదు. మౌనంగా ఉండిపోయాడు.

మరుసటిరోజు అన్నలు చెల్లెల్ని తమ వెంటన అరణ్యంలోకి తీసుకెళ్ళారు. ఒక చెట్టును చూపించి ఎక్కమన్నారు. ఆ చెట్టును అల్లుకున్న ఒక తీగకు ఏడురంగుల పువ్వులున్నాయి. వాటిని కోయమన్నారు. ఏ మాత్రం అన్నల్ని సందేహించని చెల్లెలు చెట్టెక్కింది. చిటారుకొమ్మని చేరింది. ఆరుమంది అన్నలు ఆమెపై బాణాలు వేశారు. చిన్నవాడయి 'లిటా' వేశాడు కానీ ఆమెకు తగలకుండా వేశాడు.

కానీ ఆమె బాణాలు గుచ్చుకుని చనిపోయింది. అన్నలు ఆమె శరీరాన్ని ముక్కలు చేసి కడగడానికి బావి దగ్గకకు వెళ్ళి 'లిటా'ను కొన్ని నీళ్ళు తీసుకురమ్మన్నారు.

'లిటా' బావి దగ్గరకు వెళ్ళి కూచుని ఏడవడం మొదలుపెట్టాడు.

బావి నించీ ఒక పెద్ద కప్ప 'లిటా! ఏడుస్తున్నావా? నీకేదయినా సాయం చెయ్యగలనా!' అంది.

లిటా జరిగింది వివరించాడు. కప్ప నువ్వేమీ బాధపడకు. నీకు నేనో పెద్ద చేపనిస్తాను. మీ చెల్లెలి శరీర భాగాలు దాచిపెట్టి ఈ చేపను వండు మీ అన్నలు వేటకు రమ్మంటే ఆరోగ్యం బాగాలేదని సాకు చెప్పి ఇంట్లో ఉండిపో వాళ్లు వెళ్ళాకా మీచెల్లెలి శరీర భాగాల్ని ఇక్కడికి తీసుకొచ్చి అన్నిటినీ కలుపు. నేను మీ చెల్లెల్ని బతికిస్తాను' అంది.

కప్ప చాలా పెద్ద చేపను లిటాకు ఇచ్చింది. లిటా అంతా కప్ప చెప్పినట్లే చేశాడు. చేపమాంసం తిన్న అన్నలు ఎంతో రుచిగా ఉందని చెల్లెల్ని చంపి మంచి పని చేశామని అనుకున్నారు.

మరుసటిరోజు వాళ్ళు వేటకు వెళుతూ ఉంటే ఏదోసాకు చెప్పి లిటా ఇంట్లో ఉండి పోయాడు. వాళ్ళు వెళ్ళాకా చెల్లెలి శరీర భాగాల్ని బావి దగ్గరకు తీసుకెళ్ళి అతికించాడు. కప్ప బావినంచీ బయటకి వచ్చి మంత్రాలు చదివింది. చెల్లెలు సజీవంగా మారి చిన్నన్న ముందు నిల్చుంది. వాళ్ళిద్దరూ కప్ప సలహా మేరకు ఆ అడవిని వదిలి ఇంకో అడవిలో నివాసానికి వెళ్లిపోయారు.

కొన్నాళ్ళకు ఒకరాజు అడవికి వేటకు వచ్చాడు. అందంలో మెరిసిపోతున్న ఆమెను చూసిన క్షణం ప్రేమించాడు. ఆమె అన్న అయిన లిటాకు అర్థరాజ్యాన్నిచ్చి

ఆమెను పెళ్ళాడాడు.

అడవిలో ఉన్న ఐదుగురు అన్నలు దరిద్రంతో మరింత పేదవాళ్ళయి రోజువారీ కూలీలుగా మారిపోయారు. రాజు ప్రజల కోసం పెద్ద చెరువు తవ్వించాలని నిర్ణయించాడు. వేలమంది కూలీలు వచ్చారు. వాళ్లల్లో ఈ ఐదుమంది అన్నలూ ఉన్నారు.

చెరువు దగ్గరికి వచ్చిన రాణిని చెల్లెలుగా తెలుసుకుని క్షమాపణలు కోరారు. ఆమె క్షమించి వాళ్లకు బంగారం నగలు ఇచ్చింది. కానీ పశ్చాత్తాపంతో దహించుకు పోయిన వాళ్ళు అవి తీసుకోలేదు. వాళ్ళు రాళ్ళతో కర్రల్తో రక్తంఓడేలా తమ శరీరాల్ని హింసించుకున్నారు. రోదించారు.

హఠాత్తుగా భూమి చీలి వాళ్ళు భూమిలోపలికి వెళ్ళారు కానీ వాళ్ళ తలవెంట్రుకలు పైకి కనిపిస్తూనే ఉండిపోయాయి. అవి 'సబాయి' గడ్డిగా మారిపోయాయి. ఇది సబాయి గడ్డి వెనక గాథ!

# 5 పెళ్ళికూతుర్ని పొందే మార్గం

సంతాల్ పరగణాల్లో కన్యాశుల్కం ఉండేది. డబ్బిచ్చి పెళ్ళికూతుర్ని కొనాల్సి వచ్చేది. పెళ్ళికూతుర్ని సంపాదించడానికి ఎన్నో మార్గాలున్నాయి. వాటిల్లో ఇది ఒకటి.

అమ్మాయి కావాలంటే ఉన్న మార్గాల్లో ఇంకోకటి ఉంది. అది కష్టమైంది. అదేమిటంటే అమ్మాయి తండ్రి బాగా కష్టపడే ఒక కుర్రాడిని ఇంట్లో పనికి పెట్టుకుంటాడు. అతను పొలం దున్నాలి. పంటకోయాలి. కావలి కాయాలి. దానికి సంవత్సరమో రెండేళ్ళో కాలపరిమితి ఉంటుంది. ఆసమయంలో అతన్ని సేవకుడుగా చూస్తారు. అతను ఇంట్లో సభ్యుడయినా తిండి, నీళ్ళు బట్టలు ఇస్తారు. అంతే జీతముండదు. ఆ జీతం డబ్బుల్ని కన్యాశుల్కంలో భాగంగా లెక్కకడతారు. ఆకాలపరిమితి పూర్తి అయ్యాకా అతనికి తన అమ్మాయికిచ్చి వరునితో పెళ్ళి జరిపిస్తాడు. కానీ ఇంత శ్రమకు ఓర్చిపెళ్ళి చేసుకోడానికి సాధారణంగా ఎవరూ ముందుకు వచ్చేవాళ్ళు కారు.

ఒక సంతాల్‌కి ఐదుమంది కూతుళ్ళు. అతనికి చాలా వ్యవసాయ భూములున్నాయి. మరీ పంటకోతలప్పుడు అతను పడరాని శ్రమను పడేవాడు. సాయపడ్డానికి కొడుక లేడు. పనిమనుషుల్ని పెట్టుకుందామంటే వాళ్ళు విపరీతంగా డబ్బులు అడిగేవాళ్ళు. అతను కనీసం తన కూతుళ్ళలో ఒకర్నిచ్చి పెళ్ళిచేద్దాం అనుకుని అల్లుడుగా తన దగ్గర పనిలో కుదరడానికి కుర్రాడు కావాలని ప్రకటించాడు. ఆ వార్త చుట్టుపట్ల పల్లెల్లో వ్యాపించింది. కానీ ఎవరూ ముందుకు రావడానికి సాహసించలేదు. గొడ్డు చాకిరీ చెయ్యడానికి వెనుకాడరు.

కానీ ఒక పేద వ్యక్తి ముందుకొచ్చాడు. అతనికి తినడానికి తిండిలేదు. కట్టుకోడానికి ఒక పంచె తప్ప ఏమీలేదు. అతను పనిలో కుదిరాడు. రాత్రింబవళ్ళు శ్రమపడ్డాడు.

రాత్రిపూట నేలపై పడుకునేవాడు. చలికి భరించేవాడు. రెండేళ్ల కాలపరిమితికి ఆమోదం తెలిపాడు. కష్టపడ్డాడు. పొలంపనిచేశాడు. ఇంటి పనులు చేశాడు. గొడ్డు చాకిరీ చేశాడు. చివరికి ఆ ఇంటి అల్లుడయ్యాడు.

మొదట ఆ రైతు తన కూతుర్నిచ్చి అతనికి పెళ్ళి చేయడానికి అంగీకరించలేదు. కారణం అతను చాలా పేదవాడు. కానీ కష్టజీవి. మర్యాదస్తుడు. మొత్తానికి చివరికి పెళ్ళి జరిగింది. అతను తన భార్యతో బాటు వేరు కాపురంపెట్టాడు. పొలం కౌలుకు తీసుకుని కష్టపడి పంటలు పండించి భార్యతో ఆనందంగా జీవించాడు.

# 6 అన్నదమ్ములు చెల్లెలు

పూర్వం ఏడుగురు అన్నదమ్ములకు ఒక చెల్లెలు ఉండేది. అన్నదమ్ములు చెల్లెల్ని అభిమానంతో చూసుకునేవాళ్ళు. కానీ ఆమె వదినలకు ఆమె అంటే ఇష్టముండేది కాదు. వాళ్ళు తమ భర్తల్తో మీ చెల్లెలు ఒక్క పనిలో కూడా సాయపడదు. సోమరిపోతు, బద్ధకస్తురాలు అని చాడీలు చెప్పేవాళ్ళు. క్రమక్రమంగా వాళ్ళు తమ సోదరితో అంటీముట్టనట్లు ప్రవర్తించసాగారు.

సోదరులు వాళ్ళ భార్యల్ని, చెల్లెల్ని ఇంటిలో వదిలి వేటకు వెళ్ళేవాళ్ళు. ఉదయం నించీ వేటలో మునిగి ఒకసారి వాళ్ళకు బాగా దాహమేసింది. ఎక్కడా నీళ్ళు కనిపించకపోయేసరికి సోదరుల్లో ఒకడు చెట్టెక్కి మెరిసిపోతున్న ఒక కొలనును చూశాడు. దిగివచ్చి తను చూసిన దిక్కుగా సోదరుల్ని తీసుకెళ్ళాడు. కానీ ఆశ్చర్యంగా అదక్కడ లేదు. అంది ఎండమావి. ఎండమావిలో నీళ్ళు ఉన్నట్లు భ్రమిస్తాం. వాళ్ళు నడిచేకొద్దీ నీళ్ళు మరింత ముందుకు వెళుతూ అందకుండా పోతున్నట్లనుకున్నారు.

ఎవరినైనా బలియిస్తే తప్ప నీటికొలను తమ దగ్గరికి రాదని నిర్ణయించుకున్నారు. ఎవర్నివ్వాలని చర్చించుకున్నారు. ఎవరూ వాళ్ళ భార్యల్ని బలి ఇవ్వడానికి ఇష్టపడలేదు. చివరికి అందరూ వాళ్ళ చెల్లిని బలిఇవ్వడానికి నిర్ణయించారు. కళ్ళముందే కదలాడుతూ ఉన్న ఎండమావి చేతికందకుండా కవ్విస్తుంటే వాళ్ళ దాహం పదింతలయింది.

ఇంటికి వెళ్ళిపోయారు. కొన్నాళ్ళ అనంతరం బలి ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని భావించారు. చిన్నవాళ్ళయిన చివరి ఇద్దరు సోదరులు కొన్నాళ్ళు ఆగుదాం అన్నారు. వాళ్ళకు చెల్లెలంటే ఇష్టం. ఒకరోజు వాళ్ళ పెద్దన్నకు ఉన్నట్లుండి అనారోగ్యం చేసింది. మంత్రిగారు వచ్చి ఎండమావి ఉదంతం తెలుసుకుని దేవతకు బలి సమర్పించకుంటే ఇతను త్వరలో చనిపోతాడని చెప్పాడు. సోదరులు చర్చించుకుని బలి ఇస్తామని మొక్కుకున్నారు. పెద్దసోదరుడి ఆరోగ్యం కుదుటపడింది.

వేటాడే స్థలానికి సోదరులు కలిసి వెళుతూ ఉదయాన్నే ఉపాహారాన్ని తమ సోదరితో పంపమని భార్యల్తో చెప్పారు. అక్కడో నీటి గుంట ఉంది. చెల్లెలు ఉపాహారం తీసుకొచ్చి

సోదరులకిచ్చింది. వాళ్ళు బావినించీ కొంత నీటిని తెచ్చివ్వమని కోరారు. సోదరులు ఆమె బావి దగ్గరకు వెళ్ళగానే ఆమెను నీటిలోకి తోసేశారు. మునిగిపోయింది. కొన్నాళ్ళకు శరీరంపైకి తేలి ఒడ్డుకు చేరి వర్షానికి బావి నిండి నీళ్ళు పొంగినపుడు పక్కకు చేరి మట్టిలో కలిసిపోయింది.

కొంతకాలానికి ఆమె శరీరం భూమిలో కలిసిన చోట ఒక వెదురు మొక్క పెరిగింది. పెద్ద వెదురు పొద ఉంది. ఒక పేదవాడయిన దళితకులస్థుడు ఒక వెదురు ముక్కను నరికి పిల్లనగ్రోవిని చేసుకున్నాడు. వెదురు ముక్కను నరికేటప్పుడు కిందనించీ నరుకు, పైనించీ నరక్కు అన్న స్వరం వినిపించింది. అతను ఆశ్చర్యపోయాడు. ఎవరూ కనిపించలేదు. అతను ఆ మాటల ప్రకారమే చేశాడు. ఆ పిల్లనగ్రోవి అద్భుతస్వరాల్ని పలికింది. పిల్లనగ్రోవి అతనికి ఆత్మీయ మిత్రుడయింది.

ఆ పిల్లనగ్రోవి ఒకరోజు నేను వచ్చాను నేను వచ్చాను అది. అతను ఆశ్చర్యపోయాడు. ఒకరోజు రాత్రి పిల్లనగ్రోవి అమ్మాయిగా మారి బయటకు వెళ్ళి తెల్లవారకముందే వచ్చి మళ్ళీ పిల్లనగ్రోవిగా మారిపోయేది. ఆకుర్రాడు ఒకరోజు చూసి ఆ అమ్మాయిని తనతో బాటు సూర్యోదయం దాకా ఉండమని కోరాడు. సూర్యోదయం దాకా అతనితో ఉంది. పిల్లనగ్రోవిగా మారలేదు. అతను ఎంతో సంతోషించాడు. వాళ్ళు ఒకరంటే ఒకరు ఇష్టపడ్డారు. పెళ్లాడారు

# 7 కుందేలు-మనిషి

# 8 లిటా అతని జంతువులు

సంతాల్ పరగణాలో ఒక కుటుంబం ఉండేది. వాళ్ళు నలుగురు అన్నదమ్ములు. మొదటి ముగ్గురికీ పెళ్ళయింది. చివరి వాడి పేరు లిటా. మొదటి ముగ్గురు వాళ్ళ భార్యలు అందరూ ఒకే ఇంట్లో వుండేవాళ్ళు. పెద్దవాళ్ళయిన లిటా తల్లిదండ్రులు కూడా అదే ఇంట్లో ఉండేవాళ్ళు. ఆడవాళ్ళ పొట్లాటల్తో ఇల్లంతా చిరాకుగా ఉండేది. దాంతో లిటాకు చీకాకు కలిగింది. ఎక్కడయినా వెళ్ళి ఏదైనా వ్యాపారం చేద్దామని అనుకున్నాడు. కొంత డబ్బు కావాలని తండ్రినడిగాడు. తండ్రి మార్చిలో వచ్చే పరగణాలకు ప్రశస్తి కలిగిన పండగ తరువాత వెళ్ళుదువులే అప్పుడు డబ్బిస్తానని అన్నాడు.

అది వృక్షాలు చివురించే కాలం. పూలతో పరిసరాలు కళకళలాడే కాలం. ఆనందంగా అందరితో కలిసి ఉత్సవం జరుపుకున్న తరువాత తండ్రి లిటాకు అరవై రూపాయలిచ్చాడు.

లిటా ఇల్లు వదిలి బయటపడ్డాడు. పదిహేను మైళ్ళు నడిచిన తర్వాత ఎక్కడికి వెళ్ళాలో ఏం చెయ్యాలో తోచలేదు. ఒక గ్రామం గుండా వెళుతూ ఉంటే అక్కడి జనం ఒక పిల్లి వెంట పరిగెట్టడం కనిపించింది. లిటా ఆశ్చర్యంగా ఏమిటి విషయం? అని వాకబు చేశాడు. ఊళ్లోవాళ్ళు ఆ పిల్లి రాజుగారి పాలను ఎంగిలి చేసిందని దాన్నిపట్టుకున్న వాళ్ళకు ఇరవై రూపాయలిస్తానని ప్రకటించాడని చెప్పారు. లిటా నేను ఇరవై రూపాయలిస్తాను. నాకా పిల్లినివ్వండి అన్నాడు. గ్రామస్థులు సరేనన్నారు. లిటా తనే పిల్లిని పట్టుకుని గ్రామస్థులకు ఇరవై రూపాయలిచ్చాడు.

అక్కడినించీ బయల్దేరి ఇంకో పల్లెగుండా సాగాడు. అక్కడి జనం ఒక చెరువులో నీటిపిల్లి కోసం వేటాడడం కనిపించింది. ఏమిటని అడిగితే ఈ నీటి పిల్లి రాజుగారి చెరువులో చేపల్ని తింటోంది. దీన్ని పట్టిస్తే ఇరవై రూపాయలిస్తామన్నారంటే ఆ ఇరవై జనాలకిచ్చి ఆనీటి పిల్లిని పట్టుకున్నాడు.

రెండు పిల్లుల్తో సాగుతూ ఉంటే జనం ఒక ఎలుక వెంట పరిగెట్టడం చూశాడు. అది రాజుగారి కాగితాల్ని కొరికిందని దాన్ని పట్టిస్తే ఇరవై రూపాయలిస్తారని చెప్పారు. తన దగ్గర మిగిలిన ఇరవై రూపాయల్ని జనాలకిచ్చి ఆ ఎలకను పట్టి సంచిలో వేసుకుని బయల్దేరాడు.

వెళుతూ ఉంటే మరో గ్రామంలో జనం ఒక పాముకోసం వెతుకుతూ కనపడ్డారు. ఆ పాము కరిచి చాలామంది చనిపోయారని అందువల్ల దాన్ని చంపుదామనకుంటున్నట్లు చెప్పారు. దాన్ని పట్టుకుని తీసుకుపోతాను. దానివల్ల మీకు ఎలాంటి ప్రమాదం ఉండదని వాళ్ళను ఒప్పించి పామును పట్టుకున్నాడు. పైసా ఖర్చులేకుండా పామును సొంతం చేసుకున్నాడు.

పిల్లులతో, ఎలకతో, పాముతో ప్రయాణం సాగించాడు. పాము'లిటా! నువ్వు రాకుంటే జనం నన్ను చంపేసేవాళ్ళు. నువ్వు మా ఇంటికి వచ్చి మా తల్లిదండ్రుల్ని కలువు. మేము చాలా సంపన్నులం. నీకు ఏం కావాలంటే అది అడుగు. నువ్వు నా ప్రాణాల్ని కాపాడావు' అంది.

మొదట లిటా భయపడ్డాడు. కానీ నీకు ఎలాంటి ప్రమాదమూ జరగదని పాము హామీ ఇచ్చింది. లిటా పాము ఇంటికి వెళ్ళాడు. విషయం తెలుసుకుని పాము తల్లిదండ్రులు ఎంతో సంతోషించి లిటాకు ఒక ఉంగరం ఇచ్చారు. ఆ ఉంగరం అతను ఏమడిగితే అది ఇస్తుందని చెప్పారు. ఐతే మొదట ఆ ఉంగరాన్ని ఒక పాలగ్లాసులో ముంచాలని చెప్పారు. లిటా ఎంతో సంతోషించాడు. లిటా ఉంగరంతో జంతువుల్తో ఇంటికి తిరిగి వెళ్లాడు.

లిటా తల్లిదండ్రులు అతను తిరిగి వచ్చినందుకు ఎంతో ఆనందించారు. డబ్బులు ఏంచేశావని, ఎట్లా ఖర్చుపెట్టావని అడగలేదు. అతను మూడు జంతువుల్తో తిరిగి వచ్చినందుకు అన్నలు, వదినలు ఎత్తిపొడిచారు. లిటా సమయమొస్తుంది చూడండన్నాడు.

తల్లిదండ్రులు లిటాను పెళ్లిచేసుకోమని తొందరపెట్టారు. ఒక డబ్బున్న కుటుంబంలో అందమైన అమ్మాయిని చూశారు. కానీ ఆ అమ్మాయి ఇంకొకణ్ణి ఇష్టపడింది. లిటాను చేసుకోవడం ఇష్టం లేదు. అందుకని ఆ అమ్మాయి కొన్ని షరతులు పెట్టింది. తన ఇంటి దగ్గర్నించీ పెళ్ళికొడుకు ఇంటి దాకా ఒకదారి ఏర్పరచాలి. ఆ దారిలో ఎండపడకూడదు. ఆ నీడలో తను పెళ్ళికొడుకు ఇంటికి నడుచుకుంటూ వెళ్ళాలి. లిటా తల్లిదండ్రులు ఈ గొంతెమ్మ కోరిక చూసి ఆ సంబంధం వదులుకుందామని నిర్ణయించుకున్నారు. లిటా లేదు. ఈ సంబంధమే నిశ్చయించండి. మీరు వెళ్ళి ముహూర్తాలు పెట్టుకురండి అన్నాడు. తల్లిదండ్రులు ముహూర్తాలు పెట్టుకు వచ్చారు. పెళ్ళిరోజు దగ్గర పడింది. అన్నలు వదినలు వీడు ఏమీ చెయ్యకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాడు. ఈ పెళ్ళి ఆగిపోవడం ఖాయం అనుకున్నారు.

పెళ్ళి రేపనగా లిటా ఒక గ్లాసు పాలలో అడవిలోకి వెళ్ళి దాంట్లో ఉంగరాన్ని వేసి

తన ఇంటినించీ పెళ్ళి కూతురు ఇంటికి దారి ఏర్పడాలని నీడ ఉండాలని కోరుకున్నాడు. అందరూ ఆశ్చర్యపోయేటట్లు దారి ఏర్పడింది. వివాహం వైభవంగా జరిగింది.

పెళ్ళికూతురు ఇది చూసి లిటా దగ్గర ఏదో అద్భుతశక్తి ఉందనుకుంది. లిటాతో ఎట్లా ఈ దారిని సృష్టించావు? ఈ అద్భుతమెట్లా వీలయింది? అని అడిగింది. కానీ లిటా ఏవీ చెప్పలేదు. మెల్లగా విషయం రాబడదామని ఆమె అత్తగారిని వాకబుచేసింది. అత్తగారు నాకు తెలీదమ్మా అంది.

లిటా భార్య అప్పుడు కూడా తను ప్రేమించిన యువకుడిని కలుస్తూ అతన్తో కలిసి పారిపోదామని ప్రయత్నించింది. ప్రియుడు కూడా సిద్ధపడ్డాడు. కానీ లిటా దగ్గర ఉన్న రహస్యం తెలుసుకున్నాకా వెళదామని ఆమె అంది.

లిటా భార్య మీరు అన్ని విషయాలు నాతో చెబుతారు కానీ ఆ రహస్యం మాత్రం నాతో చెప్పడం లేదంటే నన్ను ప్రేమించడం లేదని అర్థమయింది అంది. లిటా అదేంకాదు. నువ్వు ఇంతగా అడుగుతున్నావు కాబట్టి విను' అని విషయం చెప్పాడు. ఉంగరం సంగతి చెప్పాడు. లిటా భార్య సంతోషించింది. విషయం ప్రియుడితో చెప్పి పారిపోడానికి పథకం వేసింది.

ఆమె ప్రియుడు ఒక కుండలో మేకరక్తం తెచ్చిచ్చాడు. రాత్రి చీకటి పడ్డాకా ఆ ఉంగరం వేలికి తొడుక్కుని భర్త పక్కన తన స్థలంలో మేకరక్తం చల్లి ప్రియుడితో ఉడాయించింది.

తెల్లారిన తరువాత భార్య కనిపించలేదు. రక్తం ఉంది. ఇంట్లోవాళ్ళు ఆందోళపడ్డారు. లిటా అత్తమామలు వచ్చి తమ కూతుర్ని లిటా చంపాడని, తమకు న్యాయం జరగాలిని అధికారుల్ని కోరారు. అధికారులు లిటాను ఖైదులో బంధించారు.

మరుసటిరోజు లిటా ప్రియుడు కూడా తప్పిపోయినట్లు ఊళ్లో తెలిసింది. తను నిరపరాధినని లిటా చెప్పుకున్నాడు. న్యాయాధికారి కూడా లిటా భార్య ఆమె ప్రియుడితో పరారీ అయిందని గ్రహించాడు. లిటాతో బాటు అతని జంతువులున్నాయి. ఎలాగయినా ఉంగరాన్ని సంపాదిస్తే తన నిరపరాధిత్వం రుజువవుతుందని లిటా అనుకున్నాడు. తన జంతువుల్తో వివరించి వదిలాడు. అవి ఎంతో అన్వేషించి లిటా భార్య, ఆమె ప్రియుడు ఒక గ్రామంలో ఉన్నట్లు కనిపెట్టాయి.

ఏమాత్రం సందులేకుండా బంధించిన ఒక ఇంట్లో వాళ్ళిద్దరూ ఉండడం జంతువులు కనిపెట్టాయి. ఎలుక తన తోటి ఎలుకల్ని కొన్నిట్ని తీసుకొచ్చి రంధ్రం చేసింది. గోడగుండా

పిల్లలు ఎలుక ఇంట్లో ప్రవేశించాయి. ఎంత వెతికినా ఏమీ కనిపించలేదు. ఒక పిల్లి తన ముక్కుకున్న మీసాల్తో ఆమె ముఖం మీద గలిగింతలు పెట్టింది. ఆమె తుమ్మింది. నోట్లోంచీ ఉంగరం ఎగిరిపడింది. దాన్నిఎలుక నోటితో కరచుకుని పరిగెత్తుకుంటూ జైలు దగ్గరికి వచ్చి లిటాకు ఇచ్చింది.

లిటా గ్లాసు పాలు తెమ్మని పిల్లుల్తో చెప్పి దాంట్లోఉంగరం ముంచి తన భార్య, ఆమె ప్రియుడు వాళ్ళు పడుకున్న పడకతో సహా జైలులోకి రప్పించాడు. జైలు అధికారికి చూపించాడు. లిటా నిరపరాధి అనితేలింది. భార్యకు విడాకులిచ్చాడు. ఇంకో మంచి అమ్మాయిని పెళ్ళిచేసుకున్నాడు. తన జంతువులకు స్వేచ్ఛనిచ్చి ఉల్లాసంగా, ఆనందంగా జీవించాడు.

# 9 సంబంధం

నలుగురు స్నేహితులు తమ మిత్రుని కొడుక్కి సంబంధం చూడ్డానికి ఒకరి ఇంటికి వచ్చారు. ఆ విధంగా తగిన సంబంధం కోసం వెళ్ళడం ఆనవాయితీ.

ఆ నలుగురు ఆ ఇంట్లో అమ్మాయితో మాట్లాడుతూ ఉంటే ఆ అమ్మాయి స్నేహితురాలు వచ్చింది. చాలా చలాకీగా ఉంది. వాళ్ళు ఆ ఇంటి అమ్మాయితో మీనాన్న ఎక్కడికెళ్ళాడు? అని అడిగారు. ఆ అమ్మాయి మా నాన్న నీళ్ళతో మాట్లాడ్డానికి వెళ్ళారు అంది. ఆ మాటల్తో వాళ్ళు ఆశ్చర్యపోయారు. 'ఏంటిలా సమాధానం చెబుతుంది?' అనుకున్నారు. ఐనా ఆ మాటల్ని అర్థంచేసుకున్నట్లు గంభీరంగా ఫోజుపెట్టి మీ అమ్మ ఎక్కడికి వెళ్ళింది అని అడిగారు.

ఆ అమ్మాయి మా అమ్మ ఒక మనిషిని ఇద్దరు చెయ్యడానికి వెళ్ళింది. అంది దాంతో ఆ నలుగురు ఆ అమ్మాయి తెలివితక్కువదని, పిచ్చిపిచ్చిగా సమాధానాలిస్తోందని అనుకున్నారు.

అక్కడే ఉన్న ఆ అమ్మాయి స్నేహితురాలు నేనిక్కడ కాలక్షేపం చేస్తూ ఉంటే నేను ఇంట్లో పనులన్నీ ఆగిపోతాయి. నేను బియ్యం దంచాలి. రాట్నం వడకాలి అంది.

వచ్చిన నలుగురు ఆ అమ్మాయి స్నేహితురాలిని ఇష్టపడ్డారు. పద్ధతయిన అమ్మాయి అనుకున్నారు. వాళ్ళు ఆ రెండో అమ్మాయి ఇంటికి వెళ్ళి ఆమే తల్లిదండ్రుల్ని కలిసి సంబంధం నిశ్చయించారు. మిత్రులు తన కొడుకును మించి సంబంధం తెచ్చినందుకు వాళ్ళ స్నేహితుడు కృతజ్ఞత ప్రకటించాడు. పెళ్ళి వైభవంగా జరిగింది.

నలుగురు మిత్రులు ఇంటికి వెళ్ళి తమ భార్యల్తో మొదట తాము కలిసిన అమ్మాయి చెప్పిన మాటలకు అర్థమేమిటి? అని సాంప్రదాయికంగా అందరూ చెప్పుకునేవి. ఆ అమ్మాయి చాలా తెలివైంది లాగుంది"అని అన్నారు. నీళ్ళతో మాట్లాడానికి వెళ్ళాడంటే పొలానికి నీళ్ళు పెట్టడానికి వెళ్లాడని అర్థం. ఒక మనిషిని రెండు చెయ్యడానికి వెళ్ళిందంటే ధ్యానం దంచడానికి వెళ్ళిందని అర్థం. గింజవేరుగా, పొట్టు వేరుగా చేయడానికి వెళ్ళిందని అర్థం' అన్నారు.

తమ తెలివి తక్కువ తనానికి భర్తలు నాలిక కరచుకున్నారు. తను మిత్రుడ్ని కొడుక్కి చూసిన పిల్ల తెలివితక్కువదని తెలిసి వచ్చింది. పెద్ద మనుషులు కనిపించినప్పుడు అలా చెప్పమని మా అమ్మ అంది అని బుకాయించింది. ఆ అమ్మాయికి వడ్లు దంచడం, రాట్నం వడకడం రాదు. సోమరిపోతు, బద్ధకస్తురాలు. తన మిత్రులు తనకు ఇలాంటి తెలివితక్కువ కోడల్ని అంటగట్టినందుకు అతను మొత్తుకున్నారు. మంచి సంబంధం చేజారిపోయినందుకు మదనపడ్డారు.

# 10

# 11

12

# 13

14

# 15

# 16

# 17

# 18